క్లుప్తంగా

పెద్దగట్టు జాతరకు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి ఆహ్వానం



ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

సూర్యాపేటటౌన్ : పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి జాతరకు హాజరుకావాలని కోరుతూ మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని గురువారం ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 16 నుంచి జాతర ప్రారంభం కానుందని తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి సన్మానం



అనురాధను సన్మానిస్తున్న అవిలమల్లు

మద్దిరాల : జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎంపికైన తిరుమలప్రగడ అనురాధను గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతీ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి సురేష్‌గౌడ్, ఉబ్బని రఘుపతి, వెంకట్ రెడ్డి, శ్యాంరెడ్డి, ఎల్లేష్, అంగిరేకుల శ్రీనివాస్, మద్దెల చంద్రకళ, జి.చంద్రకళ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సువెన్ ఫార్మసీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్

సూర్యాపేట : ప్రజలు సురక్షిత మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని సువెన్ ఫార్మసీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 6వ వార్డు వస్రాం తండాలో సువెన్ ఫార్మసీ ఆధ్వర్యంలో నిర్మించిన సురక్షిత మంచినీటి ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలం అందించిన దాత ధరావత్ నీలాబాయి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ అడ్మినిస్ట్రేషన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ డి.సైదులు, జీవన్ నాయక్, నీలాబాయి, లింగా నాయక్, సైదా నాయక్, శంకర్ నాయక్, శివరాం నాయక్, సేవియా నాయక్, ఆలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

నాగారం : ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులు ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్తున్నారని, వీరికి ఉపాధి కల్పించేందుకు ప్రతి కుటుంబానికి రూ.5లక్షల చొప్పున రుణాలు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. భూమి లేని దళితులకు స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఆయనతో పాటు మల్లయ్య, పద్మ, భిక్షం, రాములమ్మ, అంజయ్య, శ్రీను, నాగమ్మ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయానికి బుక్ ర్యాక్స్ బహూకరణ



బుక్ ర్యాక్స్ అందిస్తున్న దాతలు

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్‌లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే అంబేద్కర్ గ్రంథాలయానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ గురువారం రూ.పదివేల విలువగల బుక్ ర్యాక్స్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు విద్యతోనే అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ కొలువులతోపాటు సమాజంలో మంచి చెడులను తెలుసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపల లింగయ్య, అద్దంకి రుషి, ప్రవీణ్, పవన్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కలతో బెంబేలు

- వీధుల్లో ఎటు చూసినా స్వైరవిహారం
- జాజిరెడ్డిగూడెం మండలంలో రోజుకు 5 నుంచి 10మందికి పైగానే గాయాలు
- గత నాలుగు నెలల వ్యవధిలో 300 మంది బాధితులు



అర్వపల్లిలో రోడ్డుపై తిరుగుతున్న కోతులు



గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

అర్వపల్లి : గ్రామాల్లో రోజురోజుకూ వానరాలు, గ్రామ సింహాల సమస్య తీవ్రమవుతోంది. వందలాది కోతులు, కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల్లో కుక్కలు కనబడిన వారినెల్లా కరిచి గాయపరుస్తున్నాయి. కోతులైతే ఇళ్లలోకి చొరబడి నిత్యావసర సరుకులు, ఏవి కనిపిస్తే అవి ఎత్తుకెళ్తున్నాయి. ఎవరైనా పొరపాటున అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా వీధుల్లో ఒంటరిగా వెళ్లేవారితోపాటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల వెంటపడి కరిచి గాయపరుస్తున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో గత వారం రోజుల నుంచి రోజుకు 5 నుంచి 10 మందికి పైగానే వీటి బారినపడి గాయపడుతున్నారు. ఇటీవల వివిధ గ్రామాల్లో కోతుల దాడిలో 10మందికి పైగానే గాయపడ్డారు. రోడ్లపై వెళ్లే ద్విచక్రవాహనదారుల వెంటపడి కరిచి గాయపరుస్తున్నాయి.

300మంది బాధితులు..

జాజిరెడ్డిగూడెం మండలంలో గతేడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్, ఈ ఏడాది జనవరి 4నెలల వ్యవధిలో కుక్కలు, కోతుల బారినపడి 300మందికి పైగానే గాయపడ్డారు. వీరంతా స్థానిక పీహెచ్‌సీలో టీకాలు పొందారు. ఇంకా అనేకమంది సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందారు. రోజురోజుకూ వీటి సమస్య తీవ్రమై బయటకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతున్నందున వానరాలు, కుక్కలను అరికట్టేందుకు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కోతి కరిచి గాయపరిచింది



ఇంట్లో ఉండగా కోతి లోపలికి వచ్చి కరిచి గాయపరిచింది. వెంటనే అర్వపల్లి పీహెచ్‌సీలో టీకాలు వేయించుకున్నాను. కోతులు, కుక్కలతో బయట తిరగలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా వాటిని నివారించాలి. – గద్దం భిక్షంరెడ్డి, పర్సాయపల్లి స్టేజీ

టీకాలు వేయించుకోవాలి



కుక్కలు, కోతుల బారినపడిన బాధితులు గాయాన్ని కడిగి శుభ్రం చేసిన వెంటనే ఆస్పత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలి. ఇవి కరిచిన వారు టీకాలు వేయించుకోకపోతే ప్రాణానికే ముప్పు. ఈ టీకాలు స్థానిక పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్నాయి.
– డాక్టర్ నగేష్‌నాయక్, మండల వైద్యాధికారి

15న ధర్మభిక్షం జయంతి వేడుకలు



మాట్లాడుతున్న బూర వెంకటేశ్వర్లు

భానుపురి : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతిని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమానికి నాయకత్వం వహించి భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాడారని కొనియాడారు. సూర్యాపేటలో హాస్టల్ నిర్మించి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పించడంతోపాటు వారికి స్కాలర్‌షిప్‌లు ఇచ్చి చదివించిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ నెల 15న పార్టీ కార్యాలయంలో జరిగే జయంతికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశగాని హేమలత, అయితగాని కామేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెన్‌పహాడ్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గోపికృష్ణ తెలిపారు. గురువారం పెన్‌పహాడ్ మండలంలోని దోసపహాడ్ గ్రామ శివారులోని మూసీ నుంచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆత్మకూర్ (ఎస్) : అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రావికుంటతండా, రామన్నగూడెం గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మద్దిరాల : అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ వీరన్న తెలిపిన ప్రకారం.. ముకుందాపురం గ్రామానికి చెందిన రాకేష్, మహిపాల్‌రెడ్డి తమ సొంత ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ముకుందాపురం శివారులోని పాలేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు.

1నుంచి జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సూర్యాపేటటౌన్ : శ్రీ సంతోషిమాత ఆలయంలో మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు నూతన జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీసంతోషిమాత ఆలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత ఆలయ ఆధ్యాత్మిక గ్రంథాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్చి 3న జరిగే ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీఅభినవోద్దండ విద్యా భారతి స్వామి హాజరవుతారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు పాలవరపు రామమూర్తి, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, మనోహర్ గుప్తా, గోపారపు రాజు, దేవి దత్తు, బోనగిరి విజయకుమార్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యామ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, చింతా వెంకన్న, మహంకాళి సోమయ్య, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య జాతర

- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- ప్రభబండ్ల ఊరేగింపు



కోలాటం వేస్తున్న మహిళలు

పెన్‌పహాడ్ : శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వాముల జాతర మండలంలోని చీదెళ్ల గ్రామంలో గురువారం వైభవంగా కొనసాగింది. వివిధ గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని వీధుల గుండా ప్రత్యేక ఆకర్షణగా ప్రభబండ్ల ఊరేగింపు నిర్వహించారు. కళాకారులు చేసిన కోలాట ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దేవాలయం చుట్టూ ప్రభబండ్ల ప్రదర్శనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ గోపికృష్ణ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీజీ జూలకంటి వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజీవ్‌గాంధీ, కీర్తి వెంకట్రావు, గొట్టిపర్తి గోపయ్య, చింత రాంబాబు, వెన్న సైదిరెడ్డి, వరికల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూరియా అక్రమ నిల్వలకు పాల్పడితే చర్యలు

తిరుమలగిరి : యూరియాను అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు తీసుకుంటామని తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫర్టిలైజర్ షాపులో అక్రమంగా నిల్వ ఉన్న 22 టన్నుల యూరియాను సీజ్ చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ తండ్రి ఆలకుంట్ల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, నాగారం మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మృతుడు ఆలకుంట్ల రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, ఎస్‌కె.వలీ, అక్బర్‌పాషా, వల్లాల భానుప్రకాశ్, ఆకారపు కృష్ణయ్య, పసుల అశోక్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న భూక్య రాజునాయక్

సూర్యాపేట : సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ భూక్య రాజునాయక్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ భవన్ బంజారాహిల్స్‌లో ఈ నెల 15న ట్రైకార్ చైర్మన్, లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ మంగతానాయక్, వెంకటేష్‌నాయక్, అశోక్‌నాయక్, భూక్య సురేష్‌నాయక్, భవిక్‌నాయక్, హర్థిక్‌నాయక్, రిషినాయక్, ఐయన్ నాయక్, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖమంత్రిగా ఎస్‌కె. ఫౌజియా, కలెక్టర్‌గా జె. తులసి, డీఈఓగా పాక రుషికేశ్, ఎంపీపీగా వి. లక్ష్మీప్రసన్న, ఎంఈఓగా అఖిలాష్, హెచ్‌ఎంగా రిషితోపాటు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి. బాలునాయక్, హెచ్‌ఎం ఇందిర, చైర్‌పర్సన్ కరుణశ్రీ, ఉపాధ్యాయులు సీహెచ్. నాగరాజు, వెంకటేశ్వర్లు, యాదగిరి, మంజుల, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.లక్ష విరాళం



అర్వపల్లి దేవాలయంలో రూ.లక్ష చెక్కును చైర్మన్ వెంకట్‌రెడ్డికి అందజేస్తున్న దాత విక్రమ్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి కుమారుడు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బీరవోలు విక్రమ్‌రెడ్డి గురువారం రూ. లక్ష చెక్కును ఆలయంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డికి అందజేశారు. బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. దాత విక్రమ్‌రెడ్డిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ధర్మకర్తలు అనిల్, దల్వాయి రేఖశ్రీధర్, నిమ్మల కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమావేశం



మద్దిరాల : వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన అధికారులు



నాగారం ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మారయ్య

మద్దిరాల : మండలంలో పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలియజేయాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలతోపాటు ఇటీవల నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిన గుట్టకాడి తండాలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ ఇబ్రహీం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు వడ్డాణం కిరణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ లొవ్వుడ్యా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల భిక్షపతి, యుజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కూజ ఎల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, ఉబ్బని రఘుపతి, చెన్ను, కాశయ్య, బీజేపీ నాయకుడు గంగాధర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీఓ గోపి, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల జాబితాపై గురువారం నాగారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.మారయ్య వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలకు గాను 42 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. మండల వ్యాప్తంగా 42 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 24,689 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం. ముత్తయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భూ పట్టాలు ఇప్పించాలని వినతి

భానుపురి : మద్దిరాల మండలం పోలుమళ్ల గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన నిరుపేదల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమికి వెంటనే పట్టాలు ఇప్పించి వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ అన్నారు. గురువారం ఆర్డీఓ వేణుమాధవరావును కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. పోలుమళ్ల గ్రామానికి చెందిన పాల్వాయి పరిపూర్ణ, ఇమ్మడి భాగ్యమ్మల పూర్వీకులకు 50 ఏళ్ల క్రితం జీవనోపాధి నిమిత్తం ప్రభుత్వం సర్వే నంబర్ 469లో ఒక్కొక్కరికి 37 గుంటల భూమిని కేటాయించిందన్నారు. ఈ భూమి వారి కబ్జాలోనే ఉందని తెలిపారు. 2011లో ప్రభుత్వ సర్వేయర్ సర్వే నిర్వహించి భూమికి హద్దులు నిర్ణయించారని అన్నారు. ఈ మేరకు కబ్జాదారులు పంటలు వేసుకుంటుండగా గ్రామానికి చెందిన కొందరు ఈ భూమిని ఆక్రమించుకోవడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. 10 ఎకరాల ప్రభుత్వ భూమి ని అక్రమంగా పట్టాలు పొందిన వీరంతా నిరుపేద మాదిగలకు చెందిన భూమిని సైతం కాజేయాలని చూస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వేణుమాధవరావు స్పందించి మద్దిరాల తహసీల్దారును పిలిపించి ఈ విషయమై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాల్వాయి పరశురాములు, కనకం ఎల్లయ్య పాల్గొన్నారు.

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



మంగళసూత్రాన్ని చూపుతున్న ఆలయ అర్చకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన స్వామి కల్యాణోత్సవం గురువారం తెల్లవారుజాము వరకు వైభవంగా కొనసాగింది. ముందుగా ఆలయంలో స్థపన తిరుమంజనం ఇతర పూజాధికాలు నిర్వహించారు. పారాయణీకులతో నిత్య ప్రబంధ పారాయణాలు, యాజ్ఞికులతో నిత్య హవనములు, మూల, మూర్తి మంత్ర అనుష్ఠానాలు, హవనం పూజలు జరిపించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు వేదమంత్రాల నడుమ తిరుమంజన మహోత్సవం నిర్వహించారు. కల్యాణ వేదికపై ఆచార్యులు స్వామికి జంధ్యధారణ చేసి వేదమంత్ర పఠనంతో స్వామి అమ్మవార్లకు జీలకర బెల్లం శిరస్సున అలంకరించిన తంతు కనులపండువగా నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ గావించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కల్యాణోత్సవంలో పాల్గొని అర్చకులు, ఆచార్యులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులను సన్మానించారు. కల్యాణోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, స్థానిక ఎస్‌ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, సామ అభిషేక్‌రెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బీరవోలు విక్రమ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, బైరబోయిన మహరాజు, సైదులు, రామలింగయ్య, ధర్మకర్తలు అనిల్‌కుమార్, కృష్ణమూర్తి ప్రవీణ్, రేఖ, వెంకన్న, వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య పాల్గొన్నారు.

గ్యారంటీల అమలులో విఫలం

అర్వపల్లి : ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. రామన్నగూడెంలో గురువారం జరిగిన బీఆర్‌ఎస్ సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మొరిశెట్టి ఉపేందర్, కాపా వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

అర్వపల్లి బీఆర్‌ఎస్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టెల మల్లేష్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా మామిడి సైదులు, ప్రధాన కార్యదర్శిగా బైరబోయిన సంతోష్, సంయుక్త కార్యదర్శిగా ఆడెపు సురేష్, కోశాధికారిగా కొమారి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా బింగి మధు, కొప్పోజు వెంకన్న, కుంభం వెంకన్న, పులిచర్ల సంపత్, బింగి సాయి, ఏశమల్ల రవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కడారి నరేష్‌యాదవ్ ఎన్నికయ్యారు.

సంక్షిప్త సమాచారం

పోరాటాలకు కదలిరావాలి

ఆత్మకూర్ (ఎస్) : దేశంలో అన్యవర్గ ధోరణులు, దోపిడీ, వివక్షపై పోరాడేందుకు యువత పెద్ద ఎత్తున కదలిరావాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. గురువారం రామన్నగూడెంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్, సంజీవరెడ్డి, పన్నాల వెంకటరెడ్డి, సతీష్, వీరారెడ్డి, పిచ్చయ్య, మెట్టు వెంకట రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ముత్తయ్య అన్నారు. గురువారం తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు అందజేశారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు

తిరుమలగిరి : బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు నమోదవుతాయని తిరుమలగిరి తహసీల్దార్ బి.హరిప్రసాద్ అన్నారు. తిరుమలగిరి మండల పరిధిలోని అనంతారం బిక్కేరు వాగు వద్ద ఇసుక అక్రమ రవాణా జరుగకుండా జేసీబీ సహాయంతో కందకాలను తవ్వించారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఎస్‌ఐ అవిలయ్య, ఏఎస్‌ఐ నికోలస్, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, సర్వేయర్ జోసఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను గురువారం కొమ్మాలలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, సోమన్న, ధర్మాజి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

మద్దిరాల : మండల పరిధిలోని గుట్టకాడి తండా కాంగ్రెస్ నూతన కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా బానోత్ సైదులు, ఉపాధ్యక్షుడిగా నేనావత్ రాజ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ గణేష్, కార్యదర్శిగా సపావత్ భాస్కర్, కోశాధికారిగా తేజావత్ సోమన్న, గౌరవ సలహాదారుడిగా బానోత్ రాజమల్లు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా బానోత్ సిద్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.